SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303324

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARARAO

ఉదయం ★★★ విజయవాడ మంగళవారం 3—3—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుట 56 సంచిక 326 6 పుటలు 12 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా

ఆంధ్ర పత్రిక చందా వివరాలు
సంవత్సరం చందా 54—00
అర్ధ సంవత్సరం 27—00
3 మాసములు 13—50
నెల చందా 4—50
మేనేజరు, ఆంధ్ర పత్రిక.

విదేశీ బ్యాంకులను జాతీయం చేయబోమని హామీ ఇవ్వలేదు

లోక్‌సభలో ప్రధానమంత్రి ప్రకటన

సుప్రీంకోర్టు తీర్పువల్ల ప్రస్తుత విధానాన్ని మార్చుకోనవసరం లేదని శ్రీమతి గాంధి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 2.

ప్రస్తుతానికి విదేశీ బ్యాంకులను మాత్రం జాతీయం చేయరాదన్న ప్రభుత్వ విధానాన్ని బ్యాంకుల జాతీయంపై సుప్రీంకోర్టు తీర్పువల్ల మార్చుకోవలసిన అవసరం లేదని నేడు లోక్‌సభలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

మన దేశంలో యిప్పుడు ఉన్న 12 విదేశ బ్యాంకులలోను మొత్తం రు 483 కోట్లు డిపాజిట్లు ఉన్నాయని ఒక ప్రశ్నకు ప్రధాని సమాధానం చెప్పిన అనంతరం శ్రీ వి. కృష్ణమూర్తి అడిగిన అనుబంధ ప్రశ్నకు ఆమె పై విధంగా జవాబు ఇచ్చారు.

శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నకు ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ పి. సి. సేథీ సమాధానం యిస్తూ, 1966లో యీ విదేశ బ్యాంకులు మొత్తం రు. 2.67 కోట్లు లాభాలు గడించాయనీ, యివి వాటి కేంద్ర కార్యాలయాలకు రు. 2.21 కోట్లు జమకట్టాయనీ చెప్పారు. 1967లో యీ బ్యాంకులు రు. 2.35 కోట్లు లాభాలు గడించి 1.95 కోట్లు జమకట్టాయనీ, 1968 లోని లాభాలు రు— 2.27 కోట్లు కాగా జమకట్టిన మొత్తం 1.70 కోట్లు అనీ కూడా చెప్పారు.

ఈ జమలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని శ్రీ కార్తవరాన్ ప్రశ్నకు శ్రీ సేథీ జవాబు చెప్పారు.

శ్రీ హనుకుంద్ కచ్చాయ్ అడిగిన ప్రధాన ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానం ఇస్తూ, విదేశ బ్యాంకులను జాతీయం చేయడం జరగదన్న హామీని తాము ఇవ్వడంగాని, అలాంటి హామీని ఆ బ్యాంకులు కోరడంగాని జరగలేదన్నారు. ఇలాంటి హామీని శ్రీమతి గాంధి యిచ్చినట్లు వాషింగ్టన్ పోస్ట్ పత్రికలో వెలువడిన ఒక వార్తను శ్రీ కచ్చాయ్ పేర్కొన్నారు.

విదేశ బ్యాంకుల జాతీయం సమస్యను గురించి ఆ బ్యాంకుల ప్రతినిధులతో తాము చర్చించలేదని శ్రీ ఎస్. ఎన్. ద్వివేది ప్రశ్నకు శ్రీమతి గాంధి జవాబు చెప్పారు.

ఆ తర్వాత శ్రీ కృష్ణమూర్తి ప్రశ్నకు ప్రధాని సమాధానమిస్తూ, విదేశ బ్యాంకుల ప్రతినిధులతో తాము చర్చలు జరిపామనీ, కాని ఆ చర్చలలో యీ సమస్య ప్రసక్తి రాలేదనీ చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికకుముందు కలకత్తాలోని ఒక బ్యాంకు సుమారు రు 90 లక్షలు సెలయేట్ రాయబార కార్యాలయం తన ఆకౌంటులు నుంచి తీసుకున్నదా అనీ, యీ సొమ్మును రాష్ట్రపతి ఎన్నికలో పలితంపై ప్రాబల్యం కోసం వినియోగించారా అనీ శ్రీ కచ్చాయ్ అడిగారు.

ప్రధాని జవాబిస్తూ రాష్ట్రపతి ఎన్నికలో యీ సొమ్మును వినియోగించారన్న నిందకు ఎంత మాత్రం ఆధారం లేదని స్పష్టం చేశారు.

బ్యాంకుల నుంచి రద్దు తీసుకున్న మొత్తాలను గురించి సభవారు యిదివరకే చర్చించారన్నారు.

ఎవరైనా రు 10 లక్షలు మించి తీసుకోదలిస్తే, దానికి ముందు రిజర్వు బ్యాంకు అనుమతి అవసరమా అన్న ప్రశ్నకు ప్రధాని జవాబిస్తూ దవుత్వ ప్రతినిధి వర్గానికు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయని చెప్పారు.

మరో ప్రశ్నకు శ్రీ సేథీ జవాబిస్తూ, విదేశ బ్యాంకులు దేశీయులకు ఇచ్చిన అడ్వాన్సులను గురించి తమవద్ద ప్రత్యేకంగా వివరాలు లేవని చెప్పారు.

కుసుమేశ్వరరావు మృతి

సంతాప సూచకంగా అసెంబ్లీ వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాద్, మార్చి 2: కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ కె. కుసుమేశ్వరరావు నేటి తెల్లవారుఝామున ఇక్కడి గుండెపోటువలన ముప్పదియారు. ఆయన వయస్సు 58 సంవత్సరాలు.

శ్రీ కుసుమేశ్వరరావు భువనకాయాన్ని పశ్చిమ గోదావరిజిల్లాలోని ఆయన స్వగ్రామానికి ప్రభుత్వం పంపించింది. ఆయన నిన్నరాత్రి 8 కపిందుకు హాజరై, శాసన సభ్యుల కొత్త వసతి గృహంలోని తమ గదికి తిరిగి వచ్చిన తర్వాత గుండెలో నొప్పి మొదలైందనిచెబుతూ పడిపోయారు. అప్పుడు అక్కడ ఉన్న శాసన సభ్యుడు శ్రీ జి. వెంకటరెడ్డి వైద్యుని పిలిపించారు. వైద్యులు తాత్కాలిక చికిత్స చేసి, తెల్లవారిన తరువాత ఆసుపత్రిలో చేర్చడం అవసరమని సూచించారట. కానిరాత్రి ఒంటిగంట ప్రాంతంలోనే శ్రీ కుసుమేశ్వరరావు మరణించారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో ఉండి నియోజక వర్గం నుంచి శ్రీ కుసుమేశ్వరరావు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గత ఎన్నికలలో గెలుపొందారు. ఇటీవలనే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు.

శ్రీ కుసుమేశ్వరరావు మృతికి ప్రగాఢసంతాప్తిని తెలియ జేస్తూ సానుభూతి సూచకంగా రాష్ట్ర శాసనసభ నేటి ఉదయం వాయిదా పడింది.

పట్టుదలగల ప్రజాసేవకుడు, స్వాభిమానశీలి అయిన శ్రీ కుసుమేశ్వరరావు మృతి రాష్ట్రానికి తీరని లోటు కలిగించిందని శాసన సభా నాయకుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సంతాప తీర్మానం ప్రతిపాదిస్తూ అన్నారు. ఆయన మరణవార్త తమకు పిడుగు పాటువలె వినిపించిందన్నారు.

శ్రీయుతులు నూకలరామచంద్రారెడ్డి డాక్టర్ టి. వి. ఎన్. చలపతిరావు, వై. వెంకట్రావు, కె. ప్రభాకరరావు, కె. గోవిందరావు, టి. వి. రాఘవులు, ఎ. బుచ్చిరాయుడు, బి. నిరంజనరావు, ఎస్. రామనరెడ్డి, టి. సి. రాజన్, (నగడకోటయ్య, ఎ. భాస్కరరావు, వై. సూర్యనారాయణమూర్తి, సోతుల గున్నయ్య,

మిగిలా 4వ పేజీలో

ఆస్ట్రేలియాలో ఎన్నికలు

సోషలిస్టుపార్టీ గెలుపు

సిడ్నీ, మార్చి 2 : ఆస్ట్రేలియాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో సోషలిస్టుపార్టీ 81 స్థానాలు గెలుచుకున్నది. ఏకపక్షంగా పూర్తి మెజారిటీ రాకపోయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని సోషలిస్టులు చెబుతున్నారు.

ప్రస్తుతం అధికారంలో ఉన్న క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీకి 78 స్థానాలు వచ్చాయి. లిబరల్ పార్టీకి కొద్ది స్థానాలు లభించాయి.

అధికారపక్షమైన డెమొక్రాటిక్ పార్టీ ఆధీనంలో వున్న అనేక నియోజక వర్గాలలో ఈసారి సోషలిస్టులు గెలిచారు.

—:o:—

అసన్‌సోల్ ప్రాంతంలో కర్ఫ్యూ పొడిగింపు

అసన్‌సోల్, మార్చి 2 : అసన్‌సోల్ జిల్లాలో శ్రీపూర్, రాణీగంజ్ గమల ప్రాంతంలో మార్క్సిస్టు, ఎస్. ఎస్. పి. మద్దతు దార్ల మధ్య కొట్లాటలు కొనసాగుతున్న కారణంగా మొన్న విధించిన కర్ఫ్యూను నిన్నకూడా పొడిగించారు.

'మంత్రి' పదవికి రాజీనామా ఇవ్వలేదు

శేషన్ ప్రకటన

తిరువేంద్రం, మార్చి 4 : మంత్రి పదవికి తాము రాజీనామా ఇవ్వలేదని కేరళ ఆర్థిక మంత్రి శ్రీ శేషన్ (ఇండియన్ సోషలిస్టు పార్టీ) నేడు శాసన సభలో ప్రకటించారు.

శ్రీ శేషన్ తేదీ వేయకుండా రాజీనామా పత్రాన్ని సభాపతికి అందజేశారని కొన్ని వార్తలు వెలువడ్డాయని, అందువల్ల అయోమయ పరిస్థితిని నివారణ చేయాలని ప్రతిపక్షంలోని ఎన్. ఎస్. పి. వర్గం నాయకుడు శ్రీ కె. కె. ఆబూ, కొందరు మార్క్సిస్టు సభ్యులు కోరగా, శ్రీ శేషన్ పై విధంగా చెప్పారు.

రాష్ట్రానికి రు. 27 కోట్ల కేంద్ర సహాయం

తుపాను బాధిత ప్రాంతాల సహాయ చర్యలకు సహాయమంత్రి ఖాదిల్కర్ వెలడి

న్యూఢిల్లీ, మార్చి 2 :

1968 లో ఆంధ్రప్రదేశ్‌లో రెండు తుపానులకు గురయిన ప్రాంతాలలో సహాయ చర్యలకు గాను కేంద్రం సహాయం పరిమితి 27.72 కోట్ల రూపాయలుగా నిర్ణయించడం జరిగింది.

కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిస్తూ, తుపాను వల్ల కలిగిన నష్టాన్ని నుదింపు చేసేందుకు గత ఏడాది జూన్, నవంబర్ మాసాలలో రాష్ట్రాన్ని సందర్శించిన కేంద్ర బృందాల సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని ఈ మొత్తం నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు.

వివిధ సహాయ చర్యలకు, డెబ్బయిన్ప్రభుత్వ ఆస్తుల మరమ్మత్తులకు రు 7.81 కోట్ల రూపాయలు ఆవసరమని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది.

శివరాత్రికి స్పెషల్ బస్సులు

హైదరాబాద్, మార్చి 2 : ఈ నెల 6వ తేదీ మహాశివరాత్రినాడు యాత్రికులు ఖమ్మం, ఎట్టిపీడు, అచంట, గరగపర్రు, ముమ్మిడివరం సందర్శించడానికి అనువుగా ఆర్. టి. సి. వారు 4వ తేదీనుంచి 7వ తేదీ వరకు ఏలూరు, కొవ్వూరు, నిడదవోలు, నర్సాపూర్, భీమవరం, తాడేపల్లిగూడెం, విశాఖపట్నం నుంచి స్పెషల్ బస్సులు నడుపుతారు.

ఆస్ట్రేలియాలో ఎన్నికలు

సోషలిస్టుపార్టీ గెలుపు

సిడ్నీ, మార్చి 2 : ఆస్ట్రేలియాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో సోషలిస్టుపార్టీ 81 స్థానాలు గెలుచుకున్నది. ఏకపక్షంగా పూర్తి మెజారిటీ రాకపోయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని సోషలిస్టులు చెబుతున్నారు.

ప్రస్తుతం అధికారంలో ఉన్న క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీకి 78 స్థానాలు వచ్చాయి. లిబరల్ పార్టీకి కొద్ది స్థానాలు లభించాయి.

అధికారపక్షమైన డెమొక్రాటిక్ పార్టీ ఆధీనంలో వున్న అనేక నియోజక వర్గాలలో ఈసారి సోషలిస్టులు గెలిచారు.

—:o:—

అసన్‌సోల్ ప్రాంతంలో కర్ఫ్యూ పొడిగింపు

అసన్‌సోల్, మార్చి 2 : అసన్‌సోల్ జిల్లాలో శ్రీపూర్, రాణీగంజ్ గమల ప్రాంతంలో మార్క్సిస్టు, ఎస్. ఎస్. పి. మద్దతు దార్ల మధ్య కొట్లాటలు కొనసాగుతున్న కారణంగా మొన్న విధించిన కర్ఫ్యూను నిన్నకూడా పొడిగించారు.

రోడు రవాణా సంస్థ నాయకుల నిరాహారదీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : టిక్కెట్టు ధరల పెంపుదలను గట్టిగా తనిఖీ చేయడం, 1967 మే, జూన్‌లలో 11 రోజుల సమ్మె కాలాన్ని లీవులోనర్దుబాటుచేయడం, ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. రూట్లలో ప్రయివేటు అపరేటర్లు అక్రమ ఉల్లంఘన, రోడ్డు నిర్వహణ, బస్సుల పరిస్థితి కార్పొరేషన్‌కు ఆర్థిక సహాయం మొదలయిన కోర్కెలపై దృష్టి మళ్లించడానికి మార్చి మూడు, నాలుగు తేదీలలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది సంఘం నాయకులు నిరాహారదీక్ష జరుపనున్నారు.

హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలలో మూడు, నాలుగు తేదీలలో శ్రీ ఎ. రాములు ప్రభృతులు రవాణా మంత్రి ఇంటిముందు, శ్రీ కిషన్‌ప్రసాద్ ప్రభృతులు సచివాలయం ముందు, సంఘ నాయకులు జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ముందు నిరాహారదీక్షలు నిర్వహిస్తారు.

కోర్కెలకు సంబంధించిన విజ్ఞప్తిపత్రాన్ని ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. సిబ్బంది సంఘం తరపున అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్ గౌర్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి సమర్పించారు. రవాణామంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, కార్మికమంత్రి శ్రీ జి. జగన్నాథరెడ్డి, ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. చైర్మన్, జనరల్ మేనేజరులకు విజ్ఞప్తిపత్రం నకళ్లను సమర్పించారు.

మంత్రి శ్రీ ఆనం

హైదరాబాద్, మార్చి 2 : సివిల్‌సప్లయీస్ మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి 1వ తేదీన శ్రీశైలం వెడతారు. 7వ తేదీన విజయవాడ వచ్చి 8వ తేదీకి రాజధాని చేరతారు.

సమ్మెకారణంగా సస్పెండయిన సిబ్బందికి తిరిగి ఉద్యోగాలు

కేంద్ర నిర్ణయంపై లోక్‌సభలో శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 2.

సెప్టెంబరు 19 సమ్మెలో పాల్గొని యిప్పటికీ సస్పెన్షన్‌లో వున్న కేంద్ర ప్రభుత్వోద్యోగులందరినీ ఉద్యోగాలలో చేర్చుకోనాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.

దేశ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ శుక్లా నేడు లోక్‌సభలో యీ విషయం ప్రకటించారు.

ఈ నిర్ణయం మేరకు యిప్పుడు ఆదేశాలు జారీ చేయబడుతున్నట్లు కూడా సహాయ మంత్రి తెలిపారు.

సమ్మెలో పాల్గొన్నందుకు వుద్యోగం సర్వీసులో వచ్చిన అవరోధాన్ని వెంటనే తొలగించాలని కూడా కేంద్రం నిర్ణయించినట్లు శ్రీ శుక్లా పేర్కొన్నారు.

ఆయాయుద్యోగాలలోస్థిరీకరణ వుద్యోగులకు స్థిరీకరణ మంజూరు చేసేటప్పుడు గాని, సాక్షికంగా శాశ్వతం చేసేటప్పుడుగాని ఈ అవరోధాన్ని పరిగణనలోనికి తీసుకోవలసి అని కూడా మంత్రి తెలియజేశారు.

ఉద్యోగులపై సస్పెన్షన్ తొలగింపువలన తలెత్తిన న్యాయస్థానాలలో గల కేసులకు ఆయా శాఖలు గైకొన్ని క్రమశిక్షణ చర్యకు సంబంధం లేదని కూడా మంత్రి అన్నారు.

సమ్మె సందర్భంగా గైర్హాజరు అయిన కాలాన్ని సెలవుగా పరిగణిస్తారు అనికూడా మంత్రి పేర్కొన్నారు.

—:o:—

ఉప ముఖ్యమంత్రి

హైదరాబాద్, మార్చి 2 : ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు 7వ తేదీన ఆశ్వారావుపేటవెడతారు. మరునాడు ఖమ్మం రైల్వే ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపనం భోత్సవం చేసి రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు.

ఖాదిల్కర్‌కు సుప్రీంకోర్టు నోటీసు

కోరు ధిక్కారంపై

న్యూఢిల్లీ, మార్చి 2 : సుప్రీం కోర్టును ధిక్కరించినందుకు ఎందుకు చర్య తీసుకోరాదో తెలియజేయవలసినదిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ ఖాదిల్కర్‌కు సుప్రీం కోర్టు నేడు నోటీసు జారీ చేసింది.

—:o:—

శాసనసభ వద్ద 17 మంది అరెస్టు

సత్యాగ్రహం చేయబోయినందుకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2: నేటి ఉదయం శాసనసభా భవనం పరిసరాలలో పిరంగి పార్కువద్ద సత్యాగ్రహం చేయబోయిన మన పాలక సంఘం సభ్యులు శ్రీయుతులు పి. సూర్యనారాయణరెడ్డి, కృష్ణస్వామి, మరో 16 మందిని నగర పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

తెలంగాణా స్మృతివియం స్మారక స్తూపం పునాదిరాయిని పోలీసుల ఆదేశంలోనుంచి విడుదల చేయాలని కోరుతూ నేడు వాల్గొని రోజు సత్యాగ్రహం జరపడానికి శ్రీ సూర్యనారాయణరెడ్డి నాయకత్వాన తొమ్మిదిమంది గల దళం ఒకటి, శ్రీ కృష్ణస్వామి నాయకత్వాన ఎనిమిదిమంది అక్కడకు వచ్చినట్లు ప్రత్యేకజ్ఞులు ఇచ్చింపించారనీ ఆరోపణపై పోలీసులు వారిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

సమయంలో అక్కడ తెలంగాణా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటరామిరెడి (ఎం. ఎల్. సి. శ్రీ ఎం. మాణిక్‌రావు (ఎం. ఎల్. ఎ.), నగర సమితి అధ్యక్షుడా శ్రీ డి. రామచంద్రులు ఉన్నారు.

ఉపమారిరమణారెడ్డిపై కేసు కొట్టివేత

తెలంగాణా విద్యార్థి నాయకురాలు

హైదరాబాదు, మార్చి 2 : ఆత్మహత్య నేరానికి పోలీసులచే కేసు పెట్టబడిన కుమారి సహెచ్. రమాదేవిని నగర ఆదనపు మేజిస్ట్రేటు నిర్దోషిగా నిర్ణయించి కేసు కొట్టివేశారు. తెలంగాణా విద్యార్థినుల కేంద్ర కార్యాచరణ సంఘానికి ఆమె కన్వీనర్.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం ఈ విద్యార్థి నాయకురాలు యిదివరలో వై. ఎం. సి. ఎ. వద్ద ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించిన సంగతి చదువరులకు విదితమే. పోలీసులు 1969 అక్టోబరు 24న ఆమెను అరెస్టు చేసి భారత శిక్షాస్మృతిలోని 309వ (ఆత్మహత్య ప్రయత్నం) సెక్షన్ క్రింద కేసుపెట్టారు.

ఈ నారి రమాదేవి తరపున శ్రీ తోట రామచంద్రారెడ్డి వాదించారు.

రు. 17 కోటి లోటుతో ఒరిస్సా బడ్జెట్

రు. 1½ కోట్ల మేరకు కొత్త పన్నులు

భువనేశ్వర్, మార్చి 2: 1970—71 ఒరిస్సా బడ్జెట్‌లో రెవన్యూ కాతాలో రు. 17.10 కోట్లు లోటు ఉంది. ఈ బడ్జెట్‌ను నేడు శాసనసభలో ఆర్థిక మంత్రి, ముఖ్యమంత్రి అయిన శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ప్రతిపాదించారు.

రు. 6.02 కోట్లు ఆదనపు రాబడిమేరకు కొత్త పన్నులను విధించారు. విద్యుచ్ఛక్తి సుంకం, ఇరిగేషన్ రేట్లు పెంపు, స్వదేశీ రాబడిపై పన్ను మరియు విధానాన్ని క్రమపద్ధతి చేయడం మొదలైన చర్యల ద్వారా యీ ఆదనపు మొత్తాన్ని సేకరిస్తారు.

పెట్టుబడి కాతాలో రు. 28.30 కోట్ల లోటు, ప్రజా ఋణం కాతాలో రు. 8.10 కోట్లు మిగులు ఉండడంవల్ల నికర లోటు రు. 31.28 కోట్లు తగ్గుతుంది. రు. 41 లక్షలు నిల్వతో ప్రారంభమైన యీ సంవత్సరం రు. 30.87 కోట్ల లోటుతో ముగించవచ్చు.

1970—71 రాష్ట్ర వార్షిక ప్రణాళికకు రు. 41.84 కోట్లు కేటాయించారు. దీనిలో కేంద్రం సహాయం రు. 29.02 కోట్లు ఉంటుంది.

రాష్ట్రపతి ఎన్నిక

సోషలిస్టుపార్టీ గెలుపు

సిడ్నీ, మార్చి 2 : ఆస్ట్రేలియాలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో సోషలిస్టుపార్టీ 81 స్థానాలు గెలుచుకున్నది. ఏకపక్షంగా పూర్తి మెజారిటీ రాకపోయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలమని సోషలిస్టులు చెబుతున్నారు.

ప్రస్తుతం అధికారంలో ఉన్న క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీకి 78 స్థానాలు వచ్చాయి. లిబరల్ పార్టీకి కొద్ది స్థానాలు లభించాయి.

అధికారపక్షమైన డెమొక్రాటిక్ పార్టీ ఆధీనంలో వున్న అనేక నియోజక వర్గాలలో ఈసారి సోషలిస్టులు గెలిచారు.

—:o:—

అసన్‌సోల్ ప్రాంతంలో కర్ఫ్యూ పొడిగింపు

అసన్‌సోల్, మార్చి 2 : అసన్‌సోల్ జిల్లాలో శ్రీపూర్, రాణీగంజ్ గమల ప్రాంతంలో మార్క్సిస్టు, ఎస్. ఎస్. పి. మద్దతు దార్ల మధ్య కొట్లాటలు కొనసాగుతున్న కారణంగా మొన్న విధించిన కర్ఫ్యూను నిన్నకూడా పొడిగించారు.

పూనా-బెంగుళూరు మెయిల్ పెట్టెలు దగ్ధం

4000 మంది చర్య పోలీస్ స్టేషన్‌పై దాడి

హాల్లి, మార్చి 2.

ఇక్కడికి 50 మైళ్ళ దూరంలోని హావేరి స్టేషన్ సమీపంలో 4000 మంది గుంపు చేరి బెంగుళూరు-పూనా మెయిల్‌కు చెందిన రెండు కోచీలను దగ్ధం చేశారు.

హావేరి రైల్వే స్టేషన్ హాల్లికి 80 కిలోమీటర్ల దూరంలో ఉంది.

హావేరి రైల్వే స్టేషన్ ఎక్స్‌ప్రెస్ మరమ్మత్తు చేయడానికి నెల రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారు.

పై సూరు—మహారాష్ట్ర సరిహద్దు సమస్య కేంద్రం ప్రతిపాదనలకు నిరసనగా ఆరు జిల్లాలు, అందులో పెక్కుమంది విద్యార్థులు నేటి ఉదయంనుంచి ఊరేగింపులు జరిపి, చివరకు ఈ దౌర్జన్యకాండ సాగించారు.

ఫైర్‌మన్‌కు గాయాలు

నిన్న హాల్లి డివిజన్‌లోని కింబర్‌గన్ని అన్నవాడ్ స్టేషన్ మధ్య మార్గాన్ని పరిశీలించి, రాకపోకలు పునరుద్ధరణకు సంబంధించిన ఒక ఇంజను ఫైర్‌మెన్, ఆందోళనకారులు ఆ ఇంజనుపై రాళ్లు రువ్విన కారణంగా గాయపడ్డాడు.

హాల్లి—అర్సికేర్ పాసింజర్ రైలు పాడవక్షి స్టేషన్ దాటి పోలేకపోవడంవల్ల హాల్లికి తిరిగి వచ్చింది.

బొంబాయి బంద్‌ముగింపు

బొంబాయి, మార్చి 2 : నేటి రాత్రి 8 గంటలకు బొంబాయి బంద్‌ను విరమించుకోదలచామని శివసేన నాయకులు బాల్‌ఠాకరే ప్రకటించారు. 'బంద్' పూర్తిగా విజయవంతమైనదని కనుక తాము అనుకున్నదానికన్నా నాలుగు గంటలు ముందుగా విరమించుకుంటున్నామని విలేకరులకు శ్రీ బాల్‌ఠాకరే తెలిపారు.

శివసేన నిర్వహించిన 'బంద్' ప్రయోజనం నెరవేరిందని తాము భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వివరాలు 6వ పేజీలో

—:o:—

సంగ్లీ వద్ద కాల్పులు

మైసూరు-మహారాష్ట్ర ఆందోళన ఉధృతి

హైదరాబాద్, మార్చి 2 : సంగ్లీ రైల్వే స్టేషన్ వద్ద నేడు గూడ్సు షెడ్‌లో ప్రవేశించడానికి ప్రయత్నించిన గుంపుపై రైల్వే రక్షక సిబ్బంది కాల్పులు జరుపగా ఒక వ్యక్తి గాయపడ్డాడని అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

పై సూరు—మహారాష్ట్ర సరిహద్దువివాదం ఆందోళనసందర్భంగా, చెలరేగిపోయిన ఆందోళనకారులగుంపు నేటిఉదయం సంగ్లీ రైల్వేస్టేషన్‌పై దాడి జరుపగా పోలీసులు కాల్పులు జరిపారని, ఇక్కడి దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయానికి వార్త అందింది.

ఆందోళనకారులు స్టేషన్‌లో ప్రవేశించి, సంగ్లీ—మిరాజ్ పాసింజర్ రైలును స్టేషన్ బయటకు తీసుకుపోవ్వకుండా అడ్డగించారు. ఒక కోచ్ (బోగీలో తాళం వేసినట్లు బలవంతంగా స్వాధీనం

మిగిలా 8 వ కాలంలో

శాసనసభ వద్ద 17 మంది అరెస్టు

సత్యాగ్రహం చేయబోయినందుకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2: నేటి ఉదయం శాసనసభా భవనం పరిసరాలలో పిరంగి పార్కువద్ద సత్యాగ్రహం చేయబోయిన మన పాలక సంఘం సభ్యులు శ్రీయుతులు పి. సూర్యనారాయణరెడ్డి, కృష్ణస్వామి, మరో 16 మందిని నగర పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

తెలంగాణా స్మృతివియం స్మారక స్తూపం పునాదిరాయిని పోలీసుల ఆదేశంలోనుంచి విడుదల చేయాలని కోరుతూ నేడు వాల్గొని రోజు సత్యాగ్రహం జరపడానికి శ్రీ సూర్యనారాయణరెడ్డి నాయకత్వాన తొమ్మిదిమంది గల దళం ఒకటి, శ్రీ కృష్ణస్వామి నాయకత్వాన ఎనిమిదిమంది అక్కడకు వచ్చినట్లు ప్రత్యేకజ్ఞులు ఇచ్చింపించారనీ ఆరోపణపై పోలీసులు వారిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

సమయంలో అక్కడ తెలంగాణా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటరామిరెడి (ఎం. ఎల్. సి. శ్రీ ఎం. మాణిక్‌రావు (ఎం. ఎల్. ఎ.), నగర సమితి అధ్యక్షుడా శ్రీ డి. రామచంద్రులు ఉన్నారు.

ఉపమారిరమణారెడ్డిపై కేసు కొట్టివేత

తెలంగాణా విద్యార్థి నాయకురాలు

హైదరాబాదు, మార్చి 2 : ఆత్మహత్య నేరానికి పోలీసులచే కేసు పెట్టబడిన కుమారి సహెచ్. రమాదేవిని నగర ఆదనపు మేజిస్ట్రేటు నిర్దోషిగా నిర్ణయించి కేసు కొట్టివేశారు. తెలంగాణా విద్యార్థినుల కేంద్ర కార్యాచరణ సంఘానికి ఆమె కన్వీనర్.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కోసం ఈ విద్యార్థి నాయకురాలు యిదివరలో వై. ఎం. సి. ఎ. వద్ద ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించిన సంగతి చదువరులకు విదితమే. పోలీసులు 1969 అక్టోబరు 24న ఆమెను అరెస్టు చేసి భారత శిక్షాస్మృతిలోని 309వ (ఆత్మహత్య ప్రయత్నం) సెక్షన్ క్రింద కేసుపెట్టారు.

ఈ నారి రమాదేవి తరపున శ్రీ తోట రామచంద్రారెడ్డి వాదించారు.

మైసూరు-మహారాష్ట్ర వివాదం

పరిష్కారకృషి కొనసాగింపు

కేంద్ర నిర్ణయం: ముఖ్యమంత్రుల తులధోరణి ప్రోత్సాహకరంగా లేదని వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 2 :

మైసూరు మహారాష్ట్ర సరిహద్దువివాదం పరిష్కారానికై యిటీవల జరిగిన సంప్రదింపులలో ఆ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ధోరణి ప్రోత్సాహకరంగా లేదని దేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు లోక్‌సభలో ప్రకటించారు

శ్రీయుతులు ఎస్. ఎం. జోషి, కె. లక్కప్ప ప్రభృతులు ప్రతిపాదించిన ప్రధాన తీర్మానంపై శ్రీ శుక్లా ఒక ప్రకటన చేస్తూ ఈ సమస్యకు పరిష్కార మార్గం కనుగొనే యత్నాన్ని కొనసాగించాలని కేంద్రం భావిస్తున్నట్లు కూడా తెలిపారు.

ఇటువంటి సమస్యల విషయంలో నిర్మాణాత్మక వైఖరి అవలంబించవలసి ఉంటుందని కూడా శ్రీ శుక్లా అన్నారు.

మహజర్‌సంఘం సమర్పించిన నివేదిక గురించి సహాయమంత్రి ప్రస్తావించి భూభాగాల బదిలీ గురించి విచారణా సంఘం చేసిన సిఫార్సులను అమలు పర్చటమే కాకుండా మరికొన్ని సర్దుబాట్లు కూడా చేసి మొత్తం సమస్యను పరిష్కరించాలని కేంద్రం తాత్కాలికంగా నిర్ణయించినట్లు ప్రకటించారు.

4 వ కాలం తరువాయి

పరచుకుని, స్టేషన్ భవనంపై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. ఆ తర్వాత పోలీసులు ఆ గుంపును చెదరగొట్టడానికి కాల్పులు జరిపారు.

మరొక గుంపు, హిల్—ఆలూర్ స్టేషన్ సమీపాన ఒక రైలు వంతెనపై నష్టాలను పాడు చేశారు.

రైళ్ల రాకపోకల విచ్ఛిత్తి హుబ్లీ డివిజను నుంచి, సోలాపూర్ డివిజనుకుకూడా ప్రాకిందని ఇక్కడి దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం తెలియచేసింది.

హాడి—గుల్బర్గా సెక్షనులోని షహాబాద్ స్టేషన్ వద్ద నాలుగువందల మంది ఆందోళనకారులు (వీరిలో అత్యధిక సంఖ్యాకులు విద్యార్థులు) బొంబాయి—మద్రాసు మెయిల్‌ను నిల్చివేసి, ఇంజన్‌పైన, కంపార్ట్‌మెంట్లపైన పోస్టర్లు అతికించి ఆ తర్వాత ఆ రైలును పోనిచ్చారు.

షుబ్రవల స్టేషన్ వద్ద మరికొందరు ఆందోళనకారులు రైలుపై టైలాయింపు జరిపి బెంగుళ

మీకు ఆనందమే [illegible]
1. మీకు కోరినది: [illegible]
2. ఉచితమే: [illegible]
3. వేలమంది: [illegible]
4. ముఖ్యతక్కువ: [illegible]
5. [illegible]
6. [illegible]
7. [illegible]
8. [illegible]
మీకు ఆనందమే [illegible]

లాటరీ టిక్కెట్లు

లాటరీ టిక్కెట్లు కొనువారికీ, మరియు ఏజెంట్లకు గొప్ప అవకాశం: బహుమతులు పొందినవారు గాక, యితరులకు తిరిగి యివ్వబడు ఏజెంట్లకు అదనపు బహుమతుల క్రింద వేలు వేలుగా విలువైన బహుమతులు (పురస్కారము మరియు మెట్రోస్టేట్ ఉగాది గొప్ప అవార్డు) లాటరీ టిక్కెట్లమీద యివ్వబడును. వివరములకు అధికారముగల ఈ క్రింది ఏజెంటుకు వ్రాయండి. Jawaharnagar Lottery Centre, 14 Jawaharnagar, S. V. Road, Goregaon (w) Bombay 62 NB.

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు
టెండరు నోటీసు

కిల్లాపురమునందు I వ క్వార్టరు నిర్మాణములు 8 యూనిట్లుగల 2 బ్లాకులు నిర్మించు పని కై అనుభవంగల కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణీత ఫారములో సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారివద్ద 25-3-1970 తేది మ॥ 3-00 గంటల వరకు అందుకొనబడి అదే రోజు మ॥ 3-05 గంటలకు టెండరు కమిటీ వారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున చదరు టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషన్లు సెక్రటరీ కాంట్రాక్టులు టెండరు సెక్షన్, పోస్టల్ డిపార్టుమెంటు వారి రు. 10/- (పది రూపాయలు మాత్రం) వెలగల పైవాన్నియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారి ఆఫీసు పనివేళలు యేదినమునందైనను లోగా వెల్లించి, పొందిన రశీదును టెండరు ఫారమ్తోపాటు అతివరలో పంపి, చీఫ్ ఇంజనీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్టు వారి మంజీ పొందవచ్చును.

టెండరుదారు గడచిన మూడు యేండ్లలో గా ఇదివంటి పనులు రు. 1,69,000 కంటే తక్కువ లేకుండా చేసినట్లు తగిన రుజువులను దరఖాస్తుతోపాటు జతపర్చి పంపవలయును. అట్లు జతపరచి పంపనియెడల టెండరు ఫారములు జారీ చేయబడవు.

టెండరుఫారములు వగైరాలు పోస్టుద్వారా పంపగోరు టెండర్లు కూడా పాటుకై పెట్టు 15 పైసల స్టాంపు మరియు స్టాకింగ్ ఖర్చులతో వెల రు. 10/- (పది రూపాయలు మాత్రమే) పెంచి, పంపవచ్చును.

టెండరు మొత్తము రు. 69,145

ఎస్. సుబ్బారావు,
చీఫ్ యింజనీరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
చిన్న టెండరు నోటీసు

మహబూబ్‌నగర్ జిల్లాలోనున్న ఈ క్రింది పనులు చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు రూరల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరుగారికి 17-3-70 తారీకు సా. గం. 3-30 ల వరకు తీసుకొనబడి అదే రోజున సా. గం. 3-30 కు తెరువబడును. టెండర్లు అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతింపబడుదురు.

టెండరు పత్రములకొరకు దరఖాస్తులు ఆఫీసు పనివేళలు పోదాలలోను వేళలయందును 5-3-1970 తారీకువరకు తీసుకొనబడును, టెండరు పత్రములు 10-3-70 తారీకులలో ఇవ్వబడును.

ప్రతి పనికి టెండరు పత్రముల కగు మొత్తము. అమ్మకపు పన్నులో సహా రూ. 20-40 లను ఏకాంటా పెట్టి 'U- Remittances - Cash Remittances - III Other Remittances'కు, R & B డివిజన్ పనివర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి పేర ప్రభుత్వపువారి ఖజానాలలో నైనను, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదులోను లేదా తదను బంధ శాఖలలోను జమచేసి చలానను, టెండరు పత్రముల కొరకు ఇచ్చు దరఖాస్తులో జతపరచవలెను. ఈ విధముగా చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపస్ ఇవ్వబడదు.

ప్రతి పనికి మిగతా వివరములు-ధరావతు, పూర్తిచేయవలసిన కాలము వగైరా సూపరింటెండింగ్ ఇంజనీరుగారి కార్యాలయము నుండిగాని ఆపనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారివద్ద నుండిగాని పొందవచ్చును.

1. జాతీయ రహదారి నెం. 7 (ఎస్. హెచ్. నెంబర్) — హైదరాబాద్ కర్నూల్ రోడ్డు కిలోమీటరు 80.00 నుండి కిలోమీటరు 83.20 మధ్యనున్న (మైలు 50 నుండి 52 వరకు) తొమ్మిది అరుకైన మరియు బలహీనమైన కలుకర్టుల పునర్నిర్మాణము-వనపర్తి డివిజను మహబూబ్ నగర్ జిల్లా.

2. జాతీయ రహదారి నెం. 7 (ఎస్. హెచ్. నెంబర్) హైదరాబాదు - కర్నూల్ రోడ్డు కిలోమీటరు 89.60 నుండి 99.20 వరకు (మైలు 56 నుండి 62 వరకు) మధ్యనున్న నది కలుకర్టుల పునర్నిర్మాణము-వనపర్తి డివిజను, మహబూబ్ నగర్ జిల్లా.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
రూరల్ సర్కిల్ రహదారులు మరియు భవనాలు
హెడ్‌క్వార్టర్స్ హైదరాబాదు.

EDUCATIONAL

Account Test- (Andhra Pradesh) Special & Departmental Tests. Postal Tuitions offered Previous Years Question & Answers Also Available. For free prospectus Apply to :— Account Test Institute, Egmore, Madras-8

లాటరీ టిక్కెట్లు

తమిళనాడు లాటరీ టిక్కెట్లు, 6 సీరియల్ (25—3—70) మరియు వైశూరు 6 సీరియల్ (ఉగాది ప్రత్యేక బహుమతి 5 లక్షలు) (5—4—70) పై రెండు రాష్ట్రముల 12 టిక్కెట్లుకు వెరి, 13-50 పంపినవారికి రిజిస్టరు ద్వారా పంపబడును. 10 రాష్ట్రముల టిక్కెట్లకు రాష్ట్రమునకు ఒక టిక్కెట్టు వంతున 15 టిక్కెట్లకు 16-75 పంపినవారికి రిజిస్టరు ద్వారా పంపబడును. ఒక్క టిక్కెట్టుకు 1.30 పంపిన వారికి సాధారణ తపాలో పంపబడును, మీ ఆదృష్టమును పరీక్షించుకోండి. సర్కారు అధికార పూర్వకమైన ఏజెంటు : ఆర్. లక్ష్మి, 19/161 ఎస్. ఎస్. సాహెబు వీధి, కడప.

దక్షిణ రైల్వే
గుంతకల్లు డివిజన్
టెండరు నోటీసు నెం. 34

ఈక్రింది తెలిపిన పనికి సీలువేయబడిన టెండర్లు 16-3-70 తేది సా॥ 3-00 గం॥ వరకు అందుకొనబడి అదేదినము సా॥ 3-30 గంటలకు తెరువబడును.

పని పేరు: పీస్‌వర్క్ కాంట్రాక్టు — 30-6-70 తేదీలో అంతమగు కాలము కంటు కదిరి, మదనపల్లి, కరిమిరి పర్యంతము పీ పెక్షనులు గల "L" జోన్‌కు సామగ్రి సప్లయిచేయుట మరియు పనులుజరిపించుట.

టెండరు సారం ఖరీదు (తిరుగుబడు రాదు) క్రింద రు.5/- (అను రూపాయలుమాత్రం) లను డివిజనల్ పీ మాస్టర్, దక్షిణ రైల్వే, గుంతకల్లు వారికి లేక దక్షిణ రైల్వే మీదియే స్టేషన్‌మాస్టర్‌కనుగాని చెల్లించి పొందిన రశీదుమ టెండరు ఫారముల సప్లయికై పంపబడు దరఖాస్తులకు జతపర్చి పంపవలెను.

టెండరు ఫారములు 16-3-70 తేదీన మ॥ 12 గంటలవరకే జారీచేయబడును.

డివిజనల్ సూపరింటెండెంటు
(వర్క్స్)/గుంతకల్.

తిరుమలతిరుపతి దేవస్థానములు
తిరుపతి

Roc. No. G 1-6136/70

టెండరు అబ్‌స్ట్రాక్ట్ నోటీసు

1970—71 సంవత్సరమునకు ఆగష్టు 1—4—70 మొదలు 31—3—71 వరకు తిరుమల తిరుపతి దేవస్థానమునకు సంబంధపడిన పనులకు కావలసిన వస్తువులు సప్లయి చేయుటకున్ను మరియు పనులు జరిపించుటకున్ను కంట్రాక్టు చేయగోరువారు 5—3—70 తేదీ సాయంకాలము 4 గంటలలోగా టి.టి.డి. ఆఫీసులో పీల్చు వేసిన టెండర్లు సంబంధపడ్డ అధికారులకు పంపుకోవలయును. పై టెండర్లు అదే తేదీ సాయంకాలము 4—30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారివల్ల గాని లేక వారివలన అధికారము పొందిన మరియే యితర ఆఫీసరు వల్లగాని టెండరుదారుల సమక్షములో తెరువబడును. 1. ఎ. తిరుపతి మరియు తిరుమలలో గల యస్. వి. డైరీ ఫారమునకు పశువుల 'దానా' (Concentrates mixture cattle feeds) సప్లయి చేయుట. 2. ఎ. టి. టి. డి. కాంటీన్లకు మరియు యితర స్థలములకు కావలసిన కూరగాయలు సప్లయి చేయుట మరియు బి. ఎమ్ముపాలు సప్లయి చేయుట, సి. స్వైవేలి ధాన్య రకపు వేలబొగ్గు/బిక్/సప్లయి చేయుట. 3. ఎ. తిరుపతి తిరుమల తిరుచానూరులో గల అన్ని గుళ్లకు కావలసిన తమలపాకులు సప్లయి చేయుట. 3 బి. మరియు సదరు గుళ్లలో జరుగు అన్ని వుత్సవములలోనున్ను కావలసిన మతాబులు, బురుసులు వగైరా బాణా సంచారములు (Fire works) సప్లయి చేయుట మరియు 3 సి. సదరు గుళ్లకు కావలసిన 'గూవలు'/మట్టి కుండలు/సప్లయిచేయుట. 4. ఎ. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి, కపిలేశ్వరస్వామి ఆలయాలు, 4బి. నారాయణవరం కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయము, 4సి. నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామి దేవాలయము, 4డి. తిరుచానూరు శ్రీ పద్మావతమ్మవారి దేవాలయములలో నైవేద్యములు తిరువీధి మోతుటకు కావలసిన మోత కూలీలను

ఆంధ్ర ఉద్యోగుల సమస్యల పరిశీలన

తెలంగాణా సిబ్బందికై నియమించే సంఘం పరిధి విస్తరణ : ఆంధ్ర కాంగ్రెస్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2: ఆంధ్ర సంస్థాగత కాంగ్రెస్‌సంఘం కార్యనిర్వాహక వర్గం నిన్న బర్కిన్‌బాగ్ (హైదరాబాద్) లోని సంస్థ కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతన సమావేశమైంది. కార్యనిర్వాహక వర్గం సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం, రాజ్యసభకు జరగనున్న ఎన్నికల నియమంలో తగు చర్య గైకొనడానికి అధ్యక్షునికి అధికారమిచ్చింది.

కార్యనిర్వాహకవర్గం ఒక తీర్మానం చేస్తూ తెలంగాణా ఉద్యోగుల ఫిర్యాదుల పరిశీలనకు ఉన్నతాధికార సంఘం నియామకం పట్ల హర్షం వెలిబుచ్చింది. విస్తృతమైన అసంతృప్తిని నివారించడానికి, ఆంధ్ర ఉద్యోగులు నోటీసు యిచ్చివున్న సమస్యను నివారించడానికి గాను, ఆంధ్ర ఉద్యోగుల ఫిర్యాదులు కూడా పరిశీలించడానికి వీలుగా ఈ సంఘం పరిధిని కాంతాలను విస్తరించవలసి కార్యనిర్వాహక వర్గం విజ్ఞప్తి చేసింది.

చక్కెర పరిశ్రమ, చెరకు సాగు ఖర్చులను పరిశీలించి, చెరకుకు లాభసాటి అయిన ధర లభించడానికాగ, చక్కెర ఫ్యాక్టరీలు నడిపించే అదనపు లాభాలలో చెరకు రైతులకు న్యాయమైన వాటా లభించడానికి ఒక సూత్రాన్ని రూపొందించవలసిందని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కార్యనిర్వాహకవర్గం మరొక తీర్మానం చేసింది.

భూమిలేని పేదలకు బంజరు భూముల పంపిణీని గురించి ప్రస్తావిస్తూ యిలాంటి భూముల వివరాలను అందూరు చేసి ప్రతి శాసనసభ్యునికి, ప్రజా ప్రాతినిధ్యం గల సంస్థలకు అయా భూముల సర్వే నెంబర్లు, పరిమితుల వివరాలతో సాధ్యమైనంత త్వరగా జాబితాలు అందజేయాలని, భూదానాలక్రమంలో వున్న భూములన్నింటిని, స్వాధీనపరుచుకోవాలని కార్యనిర్వాహక వర్గం కోరింది. భూమిని అభివృద్ధి చేసి, ఉత్పత్తి ప్రారంభించడానికి వడ్డీలేకుండా, ఎలాంటి ఆలస్యం లేకుండ పట్టాలతో బాటు డబ్బు యివ్వాలని, నీటి పారుదల పథకాల క్రింద వున్న భూముల విషయంలో మెరుగుదలలేవీ పనులు నుంచి భూమిలేని పేదలను మినహాయించాలని కార్యనిర్వాహకవర్గం విజ్ఞప్తి చేసింది.

బుర్రు సంబంధమైన అవిభక్త స్థితి [illegible] ప్రజలకు న్యాయం నుంచి సమగ్రమైన లక్షణాలతో [illegible] మార్చ ఏర్పరచిన పంటలు, పశువుల బీమా చట్టం చేయడంలో ఆలస్యం పట్ల నిరసన తెలుపుతూ ఈ విషయంలో తక్షణ చర్య గైకొనవలసిందని కార్యనిర్వాహకవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

దేశంలో అహేతుక దృష్టిలో, అహేతుక స్వయం సమృద్ధి సాధనకుగాను రైతులకు అత్యధిక ప్రాధాన్య ప్రాతిపదికపై ప్రోత్సాహాలు పెద్ద ఎత్తున సమకూర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. వ్యవసాయావసరాలకు యివ్వకన్నా చౌక ధరలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని, రసాయనిక ఎరువులపై సుంకాలను మినహాయించి, వాటి ధరలను అగ్గించాలని కార్యనిర్వాహకవర్గం కోరింది. ఉక్కు, వ్యవసాయక ఉపకరణాలు బ్యాంకు రేటులు మొదలైనవి సబ్సిడీ రేట్లకు సరఫరా చేయవలసి వుంటుంది.

గొట్టపు బావుల త్రవ్వకానికి ప్రస్తుతం వున్న బావుల లోతు పెంచడానికి భూమిని దున్నడానికి, చదును చేయడానికి ట్రాక్టర్లు బుల్‌డోజర్ల వినియోగానికి ప్రస్తుతం నిర్ణయించిన రేట్లన్నవాటి విపరీతంగా వున్నాయి వాటిని సరిచేసి సబ్సిడీ యివ్వాలి.

వ్యవసాయిక, పారిశ్రామిక కార్పొరేషన్ సరఫరా చేసిన యంత్రాలలో గొట్టపు బావులను త్రవ్వినప్పుడు నీరు పడకపోతే, రైతు ఆ ఖర్చులు యివ్వనవసరం లేకుండా ఏర్పాటు చేయాలి. ఇలాంటి మినహాయింపు మద్రాసు మహానగరంలో అమలులో వున్నది.

కేంద్ర బడ్జెట్‌లోని మంచి అంశాలు

కేంద్ర బడ్జెట్‌లోని మంచి అంశాలుపట్ల హర్షం వెలిబుచ్చుతూ, టీ, కాఫీ, చక్కెర, కిరోసిన్, సిందెటిక్ వస్త్రాలు మొదలైన వాటి మీద పన్నులు పెంచడం పట్ల కార్యనిర్వాహక వర్గం ఆశ్చర్యం వెలిబుచ్చింది. ఈ పెంపుదలవల్ల సమాజంలోని పేద వర్గాలకు దెబ్బ తగులుతుందని కార్యనిర్వాహక వర్గం పేర్కొన్నది.

కార్య నిర్వాహక వర్గం మరొక తీర్మానం చేస్తూ, రాజ్యాంగంలోని 16 (4) అధికరణం క్రింద మొక్కబడిన రిజర్వేషన్ల వారికి సాంకేతిక, వృత్తి కళాశాలల్లోను, ప్రభుత్వోద్యోగాలలో చేర్చుకోవడం విషయంలోను సరుపాయాలు కల్పించాలని కోరింది.

రాష్ట్రంలోని పెక్కు జిల్లా సహకార బ్యాంకులు తమ ఆదాయాలను సకాలంలో రిజర్వు బ్యాంకుకు చెల్లించలేక పోవడం, తత్ఫలితంగా కొన్ని సరుకుల దిగుమతి ప్రయోగాత్మక ప్రాతిపదికపై కొన్ని వాణిజ్య బ్యాంకులకు అనుసంధించడం జరిగింది. తుపాన భీభత్సంవల్ల, పంటలు దెబ్బతినడం వల్ల రైతులు తమ ఆదాయాలను తిరిగి చెల్లించలేక పోయినందున ఈ పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం దృష్టిలో ఉంచుకుని, గత ఏడాది ఆదాయాలు చెల్లించనందుకు కాలవ్యవధి పొడిగించు, జిల్లా సహకార సంఘాలు మామూలు వడ్డీతో పాటు సరుపాయం మంజూరు చేయవలసిందిగా రిజర్వు బ్యాంకుకు నచ్చ చెప్పాలని కార్యనిర్వాహక వర్గం ప్రభుత్వాన్ని కోరింది.

ఆంధ్రప్రదేశ్ [illegible] అధ్యక్షురాలు [illegible] దక్కింది. [illegible] సభ్యురాలు (తె. వ్రం) శ్రీమతి జి. [illegible] రాజ్యలక్ష్మిదేవి, [illegible] ఎమ్మెల్యేలు [illegible] అధ్యక్షురాలు [illegible] శ్రీమతి వాణిరమణారావు (కాంగ్రెస్) శ్రీమతి కనకరత్నమ్మ, శ్రీ పిడతరాజుగారెడ్డి, మంత్రి శ్రీమతి దోడామిస్త్రీ, శ్రీమతి వి. కమలకుమారి (కా. కాం) గార్లను చూడవచ్చు.

రొడీషియా రిపబిక్ అవతరణ

శాలిస్బరి, మార్చి 4: రొడీషియా నేడు రిపబ్లిక్‌గా అవతరించింది. ఈ చర్య వల్ల రొడీషియా, బ్రిటన్‌ల మధ్యగల సంబంధాలు శాశ్వతంగా తెగిపోయినవి.

కడచిన అర్ధరాత్రినుంచి అమలులోకి వచ్చిన రొడీషియా కొత్త రిపబ్లిక్‌ను శ్రీ కాలిఫర్ డ్యుపాంట్ తాత్కాలిక అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

పార్లమెంటు రద్దు అయినదని సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయని ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన మీద తాత్కాలిక అధ్యక్షుడు సంతకం చేశారు.

జాతి వివక్షణ విధానంతో రూపొందించబడిన రాజ్యాంగం ప్రకారం సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి.

నేడు రాజధాని శాలిస్బరిలో ఎక్కడా, ఉత్సాహం కనిపించలేదు. ఉత్సవాలు, వేడుకలు జరుగలేదు. పత్రికలు కూడా రిపబ్లిక్ అవతరణ వార్తలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపలేదు.

బొంబాయిలో రవాణా సర్వీసులు వాణిజ్య కార్యకలాపాలు స్తంభన

పరిహారం వివాదం శివసేన పిలుపును పురస్కరించుకొని బంద్ అమలు శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

బొంబాయి, మార్చి 2: మైసూరు - మహారాష్ట్ర సరిహద్దు వివాదం సత్వర పరిష్కారానికి ఒత్తిడిచేస్తూ శివసేన ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని బొంబాయిలో నేడు జరిగిన బంద్ కారణంగా నగరంలో వాణిజ్య, పారిశ్రామిక కార్యక్రమాలన్ని స్థంభించిపోయినవి.

సిటీ రైళ్ల సర్వీసులు, నగరంలోని కన్నీ ప్రాంతాలలో బసు సర్వీసులు నడవకపోవడం మినహాయిస్తే నగరంలో మొత్తం రవాణా వ్యవస్థ ఈ బంద్‌వల్ల దెబ్బతిన్నది.

నగరపు కూడలి ప్రాంతమైన కఫ్ ప్రాంతంలో దాదాపుకు వాణిజ్య సంస్థలు మూసివేయబడినవి. తెరచివున్న వాణిజ్య సంస్థలు, బ్యాంకులు నామమాత్రపు సిబ్బంది తోనే పని చేసినవి.

నగరం పశ్చిమ భాగంలో పర్యటించిన పి. టి. ఐ. విలేకరి రోడ్డు మీద తిన వాహనం ఒక్కటే నడవటం తాను గమనించానని అప్పుడప్పుడు పోలీస్ గస్తీవాహనాలు, అత్యవసరమైన మీద రెడ్‌క్రాస్ బానర్లతో వెళ్లిన రెండు ప్రయివేటు వాహనాలు తనకు కనిపించినవని తెలిపారు.

పెక్కు చోట్ల శివసేన వలంటీర్లు ఈ విలేకరి కారును ఆపి, అది పత్రికా విలేకరి కారు అని ధృవపరచుకున్న తర్వాత ఎదిలి పెట్టారు.

వాలంటీర్లు, అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే వాహనాలను కూడా నిలుపుదల చేశారు. ఈ విలేకరి ఆ పని చేయలేదు.

నగరం పశ్చిమ భాగంలో పర్యటించిన పి. టి. ఐ. విలేకరి రోడ్డు మీద తిన వాహనం ఒక్కటే నడవటం తాను గమనించానని అప్పుడప్పుడు పోలీస్ గస్తీవాహనాలు, అత్యవసరమైన మీద రెడ్‌క్రాస్ బానర్లతో వెళ్లిన రెండు ప్రయివేటు వాహనాలు తనకు కనిపించినవని తెలిపారు.

పెక్కు చోట్ల శివసేన వలంటీర్లు ఈ విలేకరి కారును ఆపి, అది పత్రికా విలేకరి కారు అని ధృవపరచుకున్న తర్వాత ఎదిలి పెట్టారు.

వాలంటీర్లు, అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లే వాహనాలను కూడా నిలుపుదల చేశారు. ఈ విలేకరి ఆ పని చేయలేదు.

నగరం అంతటా ప్రశాంతంగా వున్నట్టు ఉదయం 11 గంటలకు పోలీసులు చెప్పారు. కీలక ప్రాంతాలలో సాయుధపోలీసుదళాలను కావలా పెట్టారు. నగరంలో అన్నిప్రాంతాలలోను పోలీసు వ్యాన్‌లు తిరుగుతున్నవి.

అయిదుగురు అంతకంటే మించి వ్యక్తులు ఒకచోట గుమి కూడడాన్ని పోలీస్ కమిషనర్ నిషేధించారు. అయితే ప్రొద్దెక్కుతున్నకొద్దీ ప్రజలు గుంపులు గుంపులుగా ఫుట్‌పాత్‌ల మీద నిలబడి అప్పుడప్పుడు పోయే వాహనాలను గమనిస్తూ వుండడం కనిపించింది.

[illegible] ప్రాంతంలో కొందరు యువకులు ఒక ప్రయివేటు కారును ఆపడ

మిగతా 6 పేజీలో

తెలంగాణా ఉద్యమం పెరిట కొందరు స్వార్థపరులదౌర్జన్యం

శాసనసభలో పి. డి. పి. నాయకుడు డాక్టర్ టి. ఎస్. మూర్తి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2: పి. డి. పి. నాయకుడు డాక్టర్ టి.ఎస్. మూర్తి నేడు శాసనసభలో తెలంగాణా ఉద్యమం పేరిట తెలంగాణా సేవకు అంకితమయిన తమ ఇంటిని నరంగల్లులో, ఫిబ్రవరి 18 వ తేదీ రాత్రి ఒక వర్గం నిప్పుపెట్టించటానికి యేవిధంగా దుర్మార్గానికి తలపడింది సభ్యుల హృదయాలు కరిగేట్లు వర్ణించారు. తెలంగాణా పేరిట మంత్రి పదవులు ఆశించే కొందరు స్వార్థపరులు, కొందరు యువకులను రెచ్చగొట్టి ఇటువంటి అఘత్యాలకువురికొల్పుతున్నారనేటువంటి అభిప్రాయం వున్నదనీ, దవుర్జన్య వర్తనల వల్ల గాక, రాజ్యాంగహితము శాంతి సమతము అయిన వర్తనల వల్ల లక్ష్యాన్ని సాధించుకోటం బుద్ధిమంతుల లక్షణమనీ హితవిచ్చారు. శ్రీ ఆహమ్మద్‌హుస్సేన్ అధ్యక్షస్థానంలో వున్నారు. డాక్టర్ మూర్తి యొక్క ఆవేదన మిక్కుటమై వారు తమ ఉవన్యాసాన్ని ఉపసంహరించే సమయానికి, వారి గొంతు కూడా గద్గదికి మయింది.

డాక్టర్ మూర్తి ఇలా చెప్పారు: మొత్తం మీద చూస్తే యీ బడ్జెట్టు అమలు చేసే శక్తి అవాస్తవిక పరిస్థితులలో ప్రభుత్వానివున్నదా? కాశీ నుంచి కన్యాకుమారిదాకా యేదో ఒక నెపంతో, నినాదంతో దవుర్జన్యం విలయతాండవం చేస్తోంది. సహృదయత అనేది లుప్తమయినది. రైళ్ళ మీద దాడి చేయటం సమ్మెలు తగులబెట్టటం, రాళ్ళువిసరి ప్రభుత్వ ప్రయోజనాలను నష్టం చేయటం, ఎందుచేత? జనాభా పెరిగింది. నిరుద్యోగం ప్రబలింది. చిన్న చిన్న రాష్ట్రాలుగా విభజిస్తే ఉద్యోగాలు దొరుకుతాయని ఆశ. కేంద్రప్రభుత్వం ఎప్పుడయితే బలహీనమవుతుందో అప్పుడు అరాచక వర్తనలు విజృంభిస్తవి. మొగల్ సామ్రాజ్యం అంతరించినప్పటి నుంచి ఇది మనకు అనుభవైక వేద్యం. ఇప్పుడు అవే పరిస్థితులు వున్నవి. ఎక్కడ చూసినా పార్టీల మధ్య ఘర్షణలు, ఇవేళ వున్న ప్రభుత్వం మంత్రులు రేపు దొంగల్లారే లేదో చెప్పలేము. కేంద్రానికే అవిశ్వాస పరిస్థితి వచ్చినప్పుడు రాష్ట్రప్రభుత్వం మాట చెప్పేది యేమి ఉంది?

మన పరిస్థితులే చూడాము. ఇంత నిరాశజనకమైన పరిస్థితిలో నేను ఎన్నడూ మాట్లాడలేదు. తెలంగాణా రాష్ట్రం కావాలంటున్నారు. సంతోషం. వరంగల్లులో కూడా ప్రజలు కోరుతున్నారు. నేను ఆ సంగతి చెప్పాను. అయితే కొందరు నాయకులు యీ ఉద్యమాన్ని నడిపిస్తున్న పద్ధతి యుక్తతరం యొక్క శీలాన్ని ధ్వంసం చేసేటట్టుగా తయారైంది. శాంతి యుతంగా, చట్టబద్ధంగా ప్రజాస్వామ్యపద్ధతులలో రాష్ట్రాన్ని సాధించాలనే వారు ఇట్టి హింసాకాండతో ఎట్టి సంబంధం లేకుండా దూరంగా వుండాలి. చిన్న రాష్ట్రాలలో, పెద్ద రాష్ట్రాలలో వ్యక్తిగతంగా దవుర్జన్యాలు జరిపి లక్ష్యాన్ని సాధించుకోవటం పిరికపంద తనం. గత నె. 18 వ తేదీ రాత్రి వరంగల్లులో మా ఇంటిమీద, ఇంటి తలుపులకు గుడ్డలు కుక్కి, పుల్లలు పెట్టి పెట్రోలు పోసి నిప్పు పెట్టి యత్నం చేశారు. ధైవవశాత్తు 1.30 అయినప్పటికి వైద్య విద్యార్థి వేణుకొని పడుకుని వుండి పొగ చూచి ఆర్పివేసి, కర్రపుచ్చుకొని దుండగుల వెంటపడి తరిమి కొట్టటంవల్ల కొంత కాలకుండా రక్షింపబడింది. ఉద్యమాలు నడిపేది యిట్లానా? నేను తెలంగాణా సాధనకు సత్యాగ్రహం జరిపి 16 రోజులు జైలులకు వెళ్ళాను. నేను తెలంగాణా ఐక్యసంఘటనలో చేరలేదట. నేను ప్రచ్ఛన్న సమైక్యవాదినట. 34 ఏండ్లుగా వైద్యవృత్తి అవలంబించి అనేక విధాల ఒరుగల్లు వాసులకు నేను సేవ చేస్తూ వచ్చాను. అక్కడి ప్రజలందరికీ ఆ సంగతి తెలుసు. రెండేళ్ళ క్రితం నన్ను ప్రతినిధిగా కూడా వారు పంపించారు. నా పై దవుర్జన్యం జరిపి నన్ను చంపుతామని బెదిరించి తమ వర్గంలోకి లాగాలని ఇట్టి విధానాలను అవలంబిస్తారా? చెట్టుకు కట్టి తన్ని తమ వైపు త్రిప్పుకొంటామంటారా? నన్ను చంపితే నేను వృతవీరులలో ఒకడనవుతాను. మూర్తి పోతే ఉప ఎన్నిక వస్తుంది. తమ మనిషిని పెట్టుకొందామని కొందరు చెప్పుకొనినారట. ఇది నిజమనీ, అబద్ధమనీ నేను అనను. ఇదా నాయకులమనే వారు అవలంబించవలసిన పద్ధతి?

నేను కాంగ్రెస్‌ను ఒడించి ప్రతిపక్షంలో కూర్చున్నాను. ఈ ఐక్య సంఘటన పెట్టిన వారు నిష్ఠగల మొనుపుటి వరకు కాంగ్రెస్‌లో ఉండి ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చారు. నాతో వారు కలవవలెనా? నేను వారితో కలవాలా? లేదు ప్రొద్దున వారూ వారూ ఒప్పందాలు చేసుకుని ఏకమైతే మేమేమి కావాలి? వారిలో కలవకపోతే రంతారా? ఎన్నాళ్ళు బెదిరిస్తారు? నాకు 60 ఏళ్ళు వచ్చాయి. ప్రజాసేవకే నా జీవితం అంకితం చేశాను. నేనొకవంటి బెదిరింపులకు జంకుతున్నానని పోటం కలలో వార్త. బంధిస్తున్నారు.

డైవ వాడు బెదిరింపులకు లొంగవచ్చు. నేను ప్రచ్ఛన్న సమైక్య వాదినయితే తెలంగాణా ఉద్యమం పేరిట మంత్రి పదవులు కోరేవారు యీ ఉద్యమం అనేది ఒక ముసుగు పెట్టుకొన్నారని అనవచ్చు గదా? అవతలివారిని విమర్శించే వారు అవతలివారి చిత్తశుద్ధిని శంకించే వారు తమను గూర్చికూడా ఇంత కరుకు అంటారని గ్రహించనవసరం లేదా? ద్వేషాన్ని పురిగొల్పి సమాజమును హింసించి బెదిరించి దవుర్జన్యానికి తలపడి ఉద్యమాలను నడుపుదామనే వారికి—అటన్నిటికీ వారే బలి అయి నాశనం అయే రోజు రాక తప్పదనిహెచ్చరిస్తున్నాను. యువకులను తప్పుదారి పట్టించవద్దనీ, ఉద్యమాలను సవ్యమైన మార్గాలలో నడిపించి, ప్రజాస్వామ్య దేశంలో సవ్యమైన పద్ధతులలో నిర్వహించమని విన్నవిస్తున్నాను.

సామ్యవాదం మచ్చుకైనా లేదు

సామ్యవాదులని దారిద్ర్యమా వెళ్ళిపో అని తరుచునినిదినినాదాలుచేస్తూ, నినాదాల ఘనులైనా యీ బడ్జెటులో కన్పించటం లేదని మొన్న సాయంత్రం బడ్జెట్టుపై శాసనసభలో జరిగిన చర్చలో శ్రీ కుడిపూడి ప్రభాకరరావు స్పష్టం చేశారు.

సామ్యవాదం అమలు జరపటానికి కార్మికులు, రాజ్యాంగబద్ధం, ప్రాథమిక హక్కులు అడ్డం వస్తున్నవని చేస్తున్న నినాదాలు నిజమైన సామ్యవాదాన్ని అమలు చేయలేక ప్రజలను మభ్యపెట్టటమే అన్నారు. రాజ్యాంగ చట్టం ఎప్పుడూ పార్లమెంటు శాసనసభ అధికారాన్ని ప్రశ్నించటం లేదనీ శాసనాలు చేయటంలో రోపాలు వుంటున్నదనిమాత్రమే పేర్కొంటున్నదనీ వివరించారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు ప్రసంగిస్తూ, పంటల, పశువుల భీమా పథకాలు ప్రవేశపెడితే తప్ప రైతులకు బాధలు నివారణ కావన్నారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనోత్సవాలు మంత్రుల చేతకాని సామాన్య పౌరుని చేత చేయించి ప్రజలలో మూఢనోత్సాహం కలిగించాలన్నారు. తక్కువ పెట్టుబడితో చిన్న పరిశ్రమలు ఎక్కువగా స్థాపించి ప్రజలకు ఎక్కువగా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. వాటి వల్ల ప్రయోజనం కూడా త్వరలో లభించగలదన్నారు. ఎస్సెస్సెల్సీ బిబ్బందిని పూర్తిగా బదిలీ చేస్తే తప్ప కాపుసారాబట్టీలను నివారించలేమనీ అది చేయనంత కాలం ఎంతో పెద్ద మొత్తాలు పెట్టి పాటపాడిన వారికి ఎంతో నష్టం చేకూరగలదన్నారు.

హైదరాబాద్, మార్చి 2: ఇద్దరు విద్యార్థి నాయకులు శ్రీ ఎస్. గోపాల్, శ్రీ బి. వెంకటరెడ్డిని పోలీసులు మొన్న కస్టడీలోకి తీసుకున్నారు.

శాసనసభ్యుడు

1 వ పేజీ తిరువాయి

[illegible] గోపాలకృష్ణయ్య, జి. సూర్యనారాయణ, కె. విజయకుమారరాజు, కె. రామనాథం, బి. పాపారావు, పి. వి. కె. రావు, కె. అప్పలనాయుడు, శ్రీరంగయ్యచెట్టి, శ్రీమతి కె. ఈశ్వరీబాయ్ తీర్మానంపై మాట్లాడుతూ, రాజకీయానాది, శాసన సభ్యుడుగా శ్రీ కుసుమేశ్వరరావు ప్రజాసేవను కొనియాడారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తమ సంతాపాన్ని వెల్లడిస్తూ, వివిధ హోదాలలో ప్రజలకు గణనీయమైన సేవ చేస్తూ వచ్చిన శ్రీ కుసుమేశ్వరరావు అకాలమరణం ప్రజాసేవ రంగానికి పెద్ద లోటు కలిగించిందని, ఆయన ఆత్మకు శాంతి కలగాలనీ అన్నారు.

శాసన సభ్యులు సర్వశ్రీ ఎస్. గణేశ్వరరావు ఎం. వీర్రాజు, ఎస్. వెంకటరెడ్డి, మాజీ శాసనసభ్యులు శ్రీ పల్లా వెంకటరావు ఒక ప్రకటన చేస్తూ, వ్యక్తిగతంగా తాము ఒక ఆప్తుని కోల్పోయామన్నారు. ఆయన తమ బంధువర్గంలోని వారన్నారు.

నిన్నరాత్రి 10—30 గంటల వరకు తామంతా కలిసే ఉన్నామనీ, రాత్రిలోంచి ఒక ఎండురో పొల్గొన్నామనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. తర్వాత ఆయన గదిలోకివెళ్లి నిద్రాంగతులయినారని, అర్ధరాత్రి మళ్లీ తనకుటుంబీకులు వచ్చిందనీ, తాము వెళ్లేలోపుగానే ప్రాణం పోయిందనీ తెలిపారు.

మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత గుండెలో కొద్దిగా నొప్పిగా ఉన్నదని ఆయన అన్నారనీ, అయినా లెక్క చేయకుండా సమస్యాంశం మూడున్నర గంటల నుండి [illegible] పాల్గొన్నారు. రాత్రి మరల మరణించినట్లు [illegible] పరిశీలించారు.

ఢిల్లీలో జన సంఘం ప్రదర్శనలు

న్యూఢిల్లీ, మార్చి 2 : మూడవ తరగతి రైలు ప్రయాణికుల ఛార్జీలు, రవాణారేట్లు పెంచినందుకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో 10 రైలు స్టేషన్లవద్దనూ నిన్న తమ పార్టీ ఆధ్వర్యాన జరిగిన ప్రదర్శనలలో 10 వేల మందికి పైగా పాల్గొన్నారని జనసంఘం సమర్థించింది

మొరార్జీ పట్ల "అసభ్య ప్రవర్తన" విచారం తెలియజేశారని శ్రీ వెంగళరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 2: కాంగ్రెసు సంస్థ నాయకులు శ్రీ మొరార్జీ దేశాయి గత కాలములో యిక్కడకు వచ్చినప్పుడు జరిగిన సంఘటనల పట్ల విచారం తెలియచేస్తూ తాము శ్రీ మొరార్జీకి ఒక లేఖ వ్రాశామని, అందుకు సమాధానంగా ఆయన తాము హైదరాబాదు వచ్చినప్పుడు ప్రశాంతంగా వెళ్ళి పోయిందని, తమ పట్ల దవుర్జన్యం యేమీ జరుగలేదని తెలియజేశారని రాష్ట్ర అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ జలగం వెంగళరావు తెలియజేశారు.

ఐ.టి.ఐ. విద్యార్థుల నిరవధిక సమ్మె

విజయవాడ, మార్చి 2 : విజయవాడ ఐ. టి. ఐ. విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కోటేశ్వరరావు, కార్యదర్శి శ్రీ ఎ. వివేకానంద మార్చి 3 వ తేదీనుంచి నిరవధికంగా సమ్మె జరుపవలసిందిగా అన్ని ఐ. టి. ఐ సంఘాలకు పిలుపు ఇచ్చారు. ఆప్రెంటిస్ అరు మాసాల పాటే, భద్రత ఏర్పాటులో వుండాలని, ఈ కాలంలో నెలకు రు. 100 మంజూరు చేయాలని శిక్షణ పూర్తి అయిన తర్వాత ఉద్యోగావకాశాలక ల్పించాలి. ప్రతి సంస్థలో గ్రంథాలయాలు వుండాలని వారు ముఖ్యంగా కోరుతున్నారు.

—:o:—

పబ్లిక్ సర్వీస్ కమీషన్ పై శాసనసభలో ప్రశ్న

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 2 : పబ్లిక్ సర్వీస్ కమీషన్‌కు అధ్యక్షులుకాక, ముగ్గురు సభ్యులుకన్నా ఎక్కువ ఉండరాదని విజ్ఞప్తి వలలో ఉందని, ప్రస్తుతం అధ్యక్షులుతో పాటు ఇద్దరు మాత్రమే సభ్యులు ఉన్నారని శ్రీ ఎన్.టి.పి.వి. కూర్మాదాస్యులు నిన్న శాసనమండలిలో అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి సమాధానం చెప్పారు. వారి పేర్లు చెప్పవలసినదిగా శ్రీ కూర్మాదాస్యులు కోరగా మంత్రి వారి పేర్లు చెప్పారు. ఆ ముగ్గురిలో ఇద్దరు తెలంగాణావారని, ఒకరు ఆంధ్ర ప్రాంతంవారిని శ్రీ కూర్మాదాస్యుల వ్యాఖ్యానించారు. మరో స్థానం ఖాళీ ఉండగా దానిని ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు ఉన్న ముగ్గురు సభ్యులు ఆంధ్రప్రదేశ్‌వారే కదా అని విద్యామంత్రి సమాధానం చెప్పారు. (సమ్మె)

—:o:—

భారత ప్రభుత్వము

అణుశక్తిశాఖ

మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్ట్

సర్వీస్ బిల్డింగునకు పునాదులు మరియు సబ్ స్ట్రక్చర్లు నిర్మాణము

కల్పాకమందలి "సర్వీస్ బిల్డింగునకు పునాదులు మరియు సబ్ స్ట్రక్చర్లు నిర్మాణపు పనులకై ప్రభుత్వము, రైల్వేలు వగైరా ఆమోదించిన పట్టీయందు గల కంట్రాక్టర్ల నుండి, ఇండియా ప్రెసిడెంటు తరపున చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు, కల్పాకం పోస్టు, చెంగల్పట్టు జిల్లా, తమిళనాడు వారిచే సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

1.	ఎస్టిమేటు విలువ :	రు. 18 లక్షలు (సుమారు)
2.	ఎర్నెస్టు డబ్బు :	మొత్తము రు. 20,000/—
3.	సెక్యూరిటీ డిపాజిట్టు :	రు. 1,00,000/—
4.	పని పూర్తి కావలసిన కాలము :	12 నెలలు.

టెండర్ ఫారము పెట్టు ఒకటికి రు. 100/— మరియు సేల్స్ టాక్సు క్రింద రు. 3/— రొకముగా లేక మనియార్డరుగా (తిరుగు జమరాదు) యీ క్రింది ఆఫీసుల నుండి తేది 1 మార్చి 1970 నుండి 1 ఏప్రిల్ 1970 వరకు ఆఫీసు పనిచేయు వేళలయందు పొందవచ్చును.

i) కన్‌స్ట్రక్షన్ ఆఫీస్, మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు, కల్పాకం పి. ఒ., చెంగల్పట్టు జిల్లా, తమిళనాడు, (మనియార్డర్లు అసిస్టెంటు ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్టు, కల్పాకం పోస్టు, చెంగల్పట్టు జిల్లా, తమిళనాడు వారికి చెల్లించవలెను)

ii) మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్ట్ ఆఫీసు, 6వ ఫ్లోర్, 'శాస్త్రి భవన్, నెం. 36, హాడోస్‌రోడ్, మద్రాసు—6. (మనియార్డర్లు అసిస్టెంటు అకౌంట్స్ ఆఫీసరునకు పంపవలెను)

iii) చీఫ్ ఇంజనీర్ (సివిల్), పవర్ ప్రాజెక్ట్స్ యింజనీరింగు డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, ఓల్డ్ యూచ్ క్లబ్ బిల్డింగ్, ఛత్రపతి శివాజీ మహారాజ్ మార్గ్, బొంబాయి—1 వారి ఆఫీసు (మనియార్డర్లు అకౌంట్స్ ఆఫీస్, పవర్ ప్రాజెక్టు, ఇంజనీరింగ్ డివిజన్, జహాంగీర్ విల్లా, నెం. 107, ఒడి హౌస్ రోడ్, కొలాబా, బొంబాయి—5 వారికి పంపవలెను).

టెండర్లు తేది 16 ఏప్రిల్ 1970 సా. 3 గంటల వరకు కన్‌స్ట్రక్షన్ ఆఫీస్, కల్పాకం నందు అందుకొనబడి, అదే దినము సా. 4 గంటలకు హాజరై యున్న టెండరర్ల యెదుట తెరవబడును.

ఈ క్రింది వానిని జతపరచి పంపని టెండర్లు వెంటనే నిరాకరించబడును

(ఎ) పైన తెలుపబడిన ఎర్నెస్టు డిపాజిట్ సొమ్మునకు రిజర్వు బ్యాంకు నుండి పొందిన రసీదు చలానా ఈ డబ్బును సెంట్రల్ గవర్నమెంటు ఖాతాకు అకౌంట్ — 'టి' — డిపాజిట్స్ అండ్ అడ్వాన్సెస్ (సెంట్రల్) పార్టు II డిపాజిట్స్ నాట్ బేరింగ్ ఇంటరెస్ట్ (బి) అథర్ డిపాజిట్స్ — రెవెన్యూ డిపాజిట్స్ — ఎర్నెస్టు మనీడిపాజిట్స్ అన్ బిహాల్ఫ్ ఆఫ్ ది మద్రాస్ అటామిక్ పవర్ ప్రాజెక్ట్— అడ్జస్టబుల్ టు ది అకౌంటెంట్ జనరల్, మద్రాస్; అను అకౌంటుకు చెల్లించవలెను. లేక

మద్రాసు నందలి యే పెడ్యూలు బ్యాంకు మీదగాని, పైన తెలుపబడినట్టు యెర్నెస్టు డిపాజిట్ సొమ్మునకు అసిస్టెంట్ ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ అకౌంట్సు ఆఫీసర్, మద్రాసు అటామిక్ పవర్ ప్రాజెక్ట్, వారికి చెల్లించబడునట్లు డిమాండ్ డ్రాఫ్టు పంపవలెను.

సరా:— ఎర్నెస్టు డిపాజిట్ సొమ్మునకై చెక్కులు మరియు బ

బాబుడు చెప్పిన మానవసేవాధర్మం! మనుషులున్నా లేక పోయినా, కారు నడపటానికయ్యే చమురు ఖర్చు తప్పుదుగా! ఆడు వేసుకునే బోడాం! అయినాకాళ్లు, కళ్లు లేని వాళ్లకు కలవాళ్లు సాయపడకపోతే ఎలా?

ఆదికి ఎన్.ఎన్.మోటి. మా ఆయన

తలా? పెళ్లామా

దర్శకత్వం-నిర్మాత-రచయిత N.T.రామారావు... బిత్రత్రివిక్రమరావు

నేడే చూడండి!

నేడే న్యూటనితో ప్రారంభం
విజయవాడ ... శ్రీనివాసలో
స్వర్ణోత్సవాలు జరుపుకున్న
బాలకి నేటికి గొప్ప పేర్పున్న చిత్రం
వో కాన్ ధీ?
(కలకత్తా కాళి)
పి.రంజన్, మనోజకుమార్,
దత్తకుత్రం : రాజశ్రీ

కాకినాడ ... విజయలో
దిగ్విజయంగా ప్రదర్శింపబడుచున్నది
కన్నకూతురు
నాగేశ్వరరావు, అంజలి
తిరుపతి :
వాణీమహల్-మండపేట
ఫోన్: 7704 అన్నపూర్ణా రిలీజు

"లోకము మోసాలవలరా బాబు
నువు తెలుసుకు మసలాలి
ఓ రాంబాబు"
దర్శకత్వం శ్రీ ఆదూరి
సంబరాల రాంబాబు

ఢిషుం! ఢిషుం!!
నన్ను సత్తెకాలపు సత్తెయ్యగా
సంబరాలరాంబాబుగా
చూశారు! మెచ్చారు!!
ఇప్పుడు డైరెక్టుగా
యమలోకం నుంచి
యమలోకపు గూఢచారిగా

మందరపరములు పద్మరాజు పోస్టుద్వారా
వస్తున్నా! - మీ చలం

బొంబాయి బంద్

(1వ పేజీ తరువాయి)

నికి పోయినప్పుడు కొంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. జీప్‌లో పాయుధ పోలీసులు అక్కడకు రావడంతో గుంపులు చెదరిపోయినవి.

బంద్ నిన్న అర్ధరాత్రినుంచి ప్రారంభమయింది. అయితే అంతకు ముందునుంచే రోడ్లపై బస్సులు, టాక్సీల రాకపోకలు నిలిచిపోయినవి. నిన్న రాత్రి సివారు రైళ్లలో వచ్చిన ప్రయాణికులకు ఇళ్లకు వెళ్లడానికి బస్సులు దొరకలేదు.

నేటి ఉదయం నగరంలోని కన్నీ ప్రాంతాలలో నామమాత్రంగా నిర్వహింపబడుతున్న బస్‌సర్వీసును మధ్యాహ్నానికి ఉపసంహరింపబడింది.

శాంతాక్రజ్ విమానాశ్రయంలో మామూలుగా పని సాగుతున్నట్లు తెలియవచ్చింది. రాత్రి వున్న సిబ్బందినే ఈ రోజు కూడా డ్యూటీలో వుండమని కోరారు.

శాంతాక్రజ్ విమానాశ్రయం నుంచి నగరంలోకి, నగరం నుంచి విమానాశ్రయానికి ప్రయాణికులను వైమానిక సంస్థకు చెందిన కార్లలో, పోలీసు కార్ల సహాయంతో చేరవేస్తున్నారు.

శాంతాక్రజ్ ప్రాంతంలో ఎయిర్ ఇండియా కారుపై రాళ్లు బడి విస్తడం వల్ల డ్రయివరు గాయపడ్డాడు.

జాగ్రత్త చర్యగా నడపడికి మంచిది కాని 500 మందిని నిన్న పోలీసులు అరెస్టుచేశారు. పోస్టల్ సర్వీసులు మామూలుగానే కొనసాగింపబడినవి.

రోడ్లపై వాహనాల రాకపోకలు లేకపోయినా జనసమ్మర్దం స్వేచ్ఛగా తిరుగుతున్నారు.

బొంబాయిలో రద్దీగా వుండే టోకు వర్తక ప్రాంతాలైన మండ్వీ, కలబ్దేవి, నాగదేవి, దాక్లా, బాబచందన్ ప్రాంతాలు నిర్మానుష్యంగా వున్నవి.

ప్రత్తి, నూనె గింజలు ఇతర వస్తువుల ఎక్స్ఛేంజీలు అధికార పూర్వకంగా తెరవారు కాని వర్తకం ఏమీ జరగలేదు.

బొంబాయి స్టాకు ఎక్స్ఛేంజి కూడా అధికార పూర్వకంగా తెరవబడింది కాని వర్తకం ఏమీ జరగలేదు.

42 మంది శివసేన కార్యకర్తల అరెస్టు

పూనా, మార్చి 2: నేడు పూనా బంద్ సందర్భంగా పోలీసులు 42 మంది శివసేన కార్యకర్తలను, 59 మంది సంఘ వ్యతిరేక శక్తులను అరెస్టు చేశారు.

అరెస్టు అయిన వారిలో స్థానిక శివసేన అధ్యక్షుడు శ్రీ సుభాష్ నర్వాగాడ్ కూడా వున్నారు.

రాళ్లు రువ్విన కారణంగా చించవాడ పారిశ్రామిక ప్రాంతంలో ఒక ఫ్యాక్టరీ బస్సు దెబ్బతిన్నది. నగరంలో ఎక్కువ రద్దీగా వుండే [illegible] మార్కెట్ నేడు మూసివేయబడింది.

శాసనసభలో ప్రతి పక్షాల వాకౌట్

బొంబాయి, మార్చి 2: మహారాష్ట్ర

సోషలిస్టు శక్తులతో ఒకే పార్టీ ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 2: దేశంలో సోషలిస్టు శక్తులు సమైక్యం కావాలని బీహార్ ఎస్.ఎస్.పి. నాయకుడు, పార్టీ జాతీయ కార్యవర్గం సభ్యుడు శ్రీ రామానందతివారీ నిన్న యిచ్చట గట్టిగా విజ్ఞప్తి చేశారు.

అధికసంఖ్యలో హాజరైన పత్రికా విలేకరులు గోష్ఠిలో శ్రీ తివారీ ప్రసంగిస్తూ జాతీయత్వం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, మార్పులను కోరే శక్తులు సమైక్యమై మూడవ వర్గంగా రూపొందాలని విజ్ఞప్తి చేశారు.

ఈదిశలో మొదటి చర్యగా సంయుక్త సోషలిస్టుపార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, కేరళలోని జాతీయ సోషలిస్టుపార్టీలు కలసి ఒకే పార్టీగా రూపొందాలని గూడ ఆయన సూచించారు. తాను ఢిల్లీలో వున్న సమయంలో పి.ఎస్.పి. అగ్రనాయకులతో చర్చలు జరుపగలనని నా ఆయన అన్నారు.

తాను భావిస్తున్న సోషలిస్టు వర్గంలో ఫార్వర్డ్‌బ్లాకు, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, లోకతాంత్రిక కాంగ్రెసు, జార్ఖండ్‌పార్టీలు చేరవచ్చునని తాను భావిస్తున్నట్లుగూడా శ్రీతివారీ అన్నారు. వివిధ పార్టీలలో అంతశకలాలు చెలరేగి అల్లకల్లోలంగావున్న ఈపరిస్థితిలో తాను భావిస్తున్న యీ సోషలిస్టు వర్గం రాజకీయాలలో సుస్థిరత్వం సాధించగలదని ఆశిస్తున్నట్లు శ్రీ తివారీ పేర్కొన్నారు.

బీహార్‌లో రాజకీయ పరిణామాలను గురించి ఆయన ప్రస్తావించి, తమ నాయకత్వంలో ఏర్పడినట్లు చెప్పబడిన సంయుక్త విధాయక్‌దల్ అసలు ఏర్పడనే లేదని, ఆ ప్రకటన జనసంఘ్ ఏకపక్షంగా చేసిందని అన్నారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీలు సిద్ధాంత విరోధ పార్టీలని, జనసంఘ్ పార్టీ మతతత్వమైన పార్టీ అని తాను భావిస్తున్నట్లు శ్రీ తివారీ పేర్కొన్నారు.

ఎస్.ఎస్.పి. దృష్టిలో ఉభయ కాంగ్రెసు పార్టీలు ఒకేరకమైనవని గూడా శ్రీ తివారీ వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేల అభివృద్ధికి రు. 10 కోట్లు

గత మూడేండ్లలో ఖర్చుపెటినట్లు వెల్లడి

హైదరాబాదు, మార్చి 2: గత మూడు సంవత్సరాలుగా దక్షిణమధ్య రైల్వే మండలంలో వున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతంలో రైల్వే అభివృద్ధికి పది కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని దక్షిణ మధ్య రైల్వే మండల అధికారులు అందజేసిన సమాచారాన్ని మున్నటి రోజు శాసనసభలో ఉపముఖ్యమంత్రి శ్రీ జి. వి. రంగారావు తెలియజేశారు.

దక్షిణమధ్య రైల్వే మండల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్‌కు చాలా అన్యాయం జరుగుతుందని డాక్టర్ టి. ఎస్. మూర్తి నిన్న శాసనసభలో ఒక సావధాన తీర్మానం ప్రతిపాదించారు.

దీనికు సమాధానంగా శ్రీ జె. వి. నరసింగరావు ఈ విషయం కేంద్రప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖకు సంబంధించిందని దక్షిణమధ్య రైల్వే మండల జనరల్ మేనేజర్‌ను అడిగి తెలుసుకున్న విషయాలను సభవారికి నివేదిస్తున్నామన్నారు.

గోదావరి నదిపై రెండవ రైలు వంతెన నిర్మాణం చేయడం వల్ల తూర్పుకోస్తాలో రైళ్ల రాకపోకలకు అధిక సౌకర్యం కలుగుతుందన్నారు.

అది రోడ్ బ్రిడ్జి కూడా కావడం మూలాన రహదారి సౌకర్యాలు కూడా ఎక్కువగా కలుగగలవని ఆయన తెలియజేశారు. గత మూడు సంవత్సరాలుగా జరిగిన పెద్ద పనులలో బెజ్వాడ—డోర్నకల్ మధ్య జంటమార్గ నిర్మాణం, సికింద్రాబాద్—హుసేన్‌సాగర్‌కు జంటమార్గం, విజయవాడ గూడ్సు షెడ్ పునర్నిర్మాణం, కాజీపేటలో రైళ్ల రాకపోకలకు విస్తరణ సౌకర్యం, తాండూరు కృష్ణా కెనాల్ జంటరైలు మార్గం నిర్మాణం మొదలైనవి పేర్కొన్నారు.

ఇదిగాక త్వరలో నిడదవోలు—విజయవాడ మధ్య జంటమార్గం, విజయవాడ స్టేషన్ పునర్నిర్మాణ మూడవ దశ కార్యక్రమం, బిట్రగుంటయార్డ్ పెద్దఎత్తున పునర్నిర్మాణం, భద్రాచలం, నంద్యాల, దొనకొండ యార్డ్‌ల పునర్నిర్మాణం, విజయవాడ సిగ్నలింగ్ ఆధునికం చేయడం, సదిక్కడినుండి సికింద్రాబాద్‌కు రైలు మార్గం చేయడం, గుంటూరు — మాచెర్ల మీటర్ గేజును బ్రాడ్‌గేజిగా మార్చడం మొదలైన కార్యక్రమం సంకల్పించబడిందని రైల్వే అధికారులు తెలియజేశారని ఉపముఖ్యమంత్రి తెలియజేశారు.

4వ ప్రణాళికకు అదనపు వనరులలో 83 శాతం

మొదటి రెండేళ్లలోనే సేకరణ

న్యూఢిల్లీ, మార్చి 2: 1970—71 సాధారణ, రైల్వే బడ్జెట్‌లలో కొత్తగా విధించిన పన్నుల ద్వారా మొత్తం రు. 238.22 కోట్ల వనరులను సేకరించడం జరుగుతుంది.

మొన్న ప్రతిపాదించిన కేంద్ర బడ్జెట్‌లో 1970—71 లో అదనంగా రు. 170 కోట్ల ఆదాయం రాగలదని పేర్కొన్నారు. కాని సంపద పన్నులోను, అదనపు సంపద పన్నులోను చేసిన మార్పులవల్ల 71—72 నుంచి కేంద్రానికి అదనంగా రు. 16 కోట్ల ఆదాయం వస్తుంది. రాబడిపన్నులో చేసిన మార్పులవల్ల 70—71 లో అదనంగా రు. 15 కోట్ల ఆదాయం రాగా 71—72 లో రు. 5 కోట్లు లభిస్తుంది.

రైల్వే ప్రయాణాలు రవాణా ఛార్జీల రేటు పెంపుదలవల్ల 71—72 లో రు. 39 కోట్ల ఆదాయం రాగలదని అంచనా. ముఖ్యంగా మూడవ తరగతి ప్రయాణాల రేట్లను పెంచడంపై వచ్చిన తీవ్ర విమర్శ దృష్ట్యా యీ రేట్లలో కొన్ని మార్పులను తలపెట్టినట్లు తెలుస్తోంది.

1970—71 లో తంతి, తపాలాశాఖకు రు. 8.22 కోట్ల అదనపు ఆదాయం లభిస్తుంది.

మొన్న ప్రతిపాదించిన బడ్జెట్ ప్రతిపాదనల ప్రభావం 71—72లో గాని పూర్తిగా కనిపించదు కాని యీ బడ్జెట్‌లో అదనంగా సంపాదించ తలపెట్టిన మొత్తం రు. 191 కోట్లు.

కొత్త పన్నులలో 1970—71 కి కేంద్రం వాటా రు. 125 కోట్లు, రాష్ట్రాల వాటా రు. 4[illegible] కోట్లు కాగా, 1971—[illegible] కేంద్రం వాటా రు. 143 కోట్లు, రాష్ట్రాల వాటా రు. 128 కోట్లు అవుతుంది.

నాలుగవ ప్రణాళిక (1969—74) కాలంలో పన్నుల విధింపులో సహా అదనంగా రు. 1800 కోట్ల వనరులను సేకరించాలని ప్రణాళిక ముసాయిదాలో పేర్కొన్నారు. అయితే ప్రణాళిక తొలిమొదటి రెండుసంవత్సరాలలోను విధించిన అదనపు పన్నులవల్ల ఐదు ఏళ్లకు కలిపి రు. 1493 కోట్ల ఆదాయం లభిస్తుంది. మొత్తం లక్ష్యంలో 83 శాతం మేరకు వనరులను సేకరించడం జరిగింది.

నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరం (1969—70) లో తంతి తపాలా రేట్ల సవరణ కాక, అదనపు పన్నులద్వారా రు. 150 కోట్లు లభించింది అంటే ఐదేళ్లలో యీ విధంగా రు. 750 కోట్లు సమకూడింది. మొన్నటి బడ్జెట్‌వల్ల ప్రణాళికలో నాలుగేళ్లకు మొత్తం రు. 743 కోట్ల ఆదాయం లభిస్తుంది.

పిల్లలబట్టలు
శ్రీ గిరిజా గ్రేడ్సు
3,4,5 తరగతులకు
ప్రతి తరగతికి అన్ని సబ్జెక్టులవో నీడ్ పాందండి!

నిరోధ్
కుటుంబ నియంత్రణను సులభం చేస్తుంది
నిరోధ్ పురుషుల గర్భనిరోధానికి పురుషులు గించే రబ్బరు తొడుగు. ప్రపంచమంతటా పురుషులు దీనిని వాడుతున్నారు. దేశ వ్యాప్తంగా ఇప్పుడిది లభిస్తున్నది. మీరు కుటుంబ నియంత్రణ అనుసరించటానికి నిరోధ్ సులభమైన పద్ధతి. నిరోధ్‌ను వాడటం మూలంగా గర్భధారణ జరుగదు. కాబట్టి మీకుటుంబాన్ని పరిమితం చేసుకోగలరు. నిరోధ్ ఆరోగ్యానికి హానికరం కాదు. నిరోధ్ శ్రేష్ఠమైన రబ్బరుతో తయారు చేయబడింది. 15 సైజులు కలిగిస్తాయి. ప్రభుత్వ సప్లిదీద్వారా దీని ధర తక్కువ. కిరాణా కొట్లు, గ్రోసరీలు, కెమిస్టులు, మందుల షాపులు, జెనరల్ మర్చెండైజు సిగరెట్ కొట్లు మొదలగు చోట్ల నిరోధ్‌ను అమ్ముతున్నారు. పురుషులారా! జన్మను నిరోధించే శక్తి మీ చేతుల్లో వుంది. నిరోధ్ వాడండి.
davp 69/494

31 జనవరి 1970 నాటికి
లైసెన్సు లేని రేడియో గాని,
టి. వి. సెట్టుగాని మీదగ్గరుందా?
అయితే, ఏ కష్టమూ లేకుండా దానికి లైసెన్సు పొందటానికి తగిన సమయమిదే.
* దీనికి చెందిన ఫారము నింపి పోస్టాఫీసుకు వెళ్ళండి.
* సర్‌ఛార్జి మినహాయిస్తారు.
* దానిని మీరు పొందిన వైనం గురించి వివరాలు అడుగరు.
* దాని రసీదు గురించిగాని, కస్టమ్సు క్లియరెన్సుకు సంబంధించిన ప్రమాణపత్రంగురించిగాని అడుగరు.
ఈ వసతి 30 ఏప్రిల్, 1970 వరకు మాత్రమే వుంటుంది
భారత తంతి తపాలా శాఖ

వేగమైనది.
సురక్షితమైనది.
ఖాయమైనది.
ఎలా?
సదరన్ రోడ్‌వేస్ వారి సరికొత్త "పాయింట్-టు-పాయింట్" పార్సెల్ సర్వీసుకి మా కాలాపారు అందరూ సుస్వాగతం పలికారు. ఎందుకనుకున్నారు? ఇది ఎక్కువ వేగంగాను, సురక్షితంగాగాను చేరుకుంటుందన్నమాట. ఇంకా అనేక కేంద్రాలకు దీన్ని విస్తృతపరచబడుతూవుంది. తమ నిలవలను సదరన్ రోడ్‌వేస్ ద్వారా వేగంగా, సురక్షితంగా రవాణా చేయుటద్వారా ఖర్చు తగ్గించుకొనగోరే వ్యాపారులకి మరీ సంతోషదాయకం!
సదరన్ రోడ్‌వేస్ -ఈ లక్ష్యమును సాధించింది. ఎందుకంటే—
* ప్రయివేటు రంగంలో వారే అత్యధికమైన రోడ్డు రవాణా ఆపరేటర్లు.
* వారు నడిపే లారీలకు వారే సొంత దారులు.
* ప్రతి పనిలోను, ప్రతి సర్వీసు పాయింటులోను పూర్తిగా తర్ఫీదయిన పనివారి కంట్రోలు గలదు.
* వారి ప్రతి డ్రైవరు ఘాటి చూపు, కంటి-పాదం సమన్వయం మనస్తత్వ, శారీరక శాస్త్రాలలో పరిపూర్ణమైన పరీక్ష చేయబడుదురు.
* వారి లారీలు పోయే దారులలో ప్రతి వంద మైళ్లకొకచోట రిపేరు, మెయింటెనెన్సు షాపులు వున్నాయి.
ఈ విధముగా సదరన్ రోడ్‌వేస్ తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, కేరళ ప్రజల పరిపూర్ణ విశ్వాసాన్ని చూరగొంటున్నది



మీరు టి.వి.యస్.ని విశ్వసించవచ్చు
TVS
సదరన్ రోడ్‌వేస్
ప్రయివేట్ లిమిటెడ్,
(టి.వి.యస్. గ్రూప్ కంపెనీలలో ఒక సభ్య సంస్థ)
మధురై